**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

**విజయవాడ,**
**తేది : 29 మే, 2021.**

# హెల్త్ హబ్‌లను ప్రభుత్వమే నిర్మించి, నిర్వహించాలి

రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రభుత్వమే స్థలాలను కేటాయించి 16 హెల్త్ హబ్‌లను ఏర్పాటు చేసి ప్రయివేటు, కార్పొరేటు సంస్థలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. రాష్ట్ర ప్రభుత్వమే అన్ని జిల్లాల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మాణం చేసి నడపాలి. అదే సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాణ్యతను పెంచి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. అందుకవసరమైన నిధులు కేటాయించాలి.

కోవిడ్ విపత్కర సమయంలో ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధానంగా ప్రజలను ఆదుకున్నాయి. అనేక కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఫీజులతో ప్రజలను పీడించాయి. నిబందనలను ఉల్లంఘించాయని ప్రభుత్వమే కేసులు నమోదు చేసి ఫైన్‌లు విధిస్తున్నది. ఇటువంటి నేపథ్యంలో ప్రభుత్వ వైద్య సంస్థలు మరింత పెరగాలి.

కేరళలో ప్రజారోగ్య వ్యవస్థని మెరుగుపర్చడం వల్ల కోవిడ్‌తో సహా వివిధ రకాల అంటువ్యాధులను జయప్రదంగా ఎదుర్కొంటున్నది. ప్రపంచవ్యాప్తంగా మన్ననలను పొందింది. కోవిడ్ కేసులు ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రభుత్వమే మెరుగైన వైద్య సదుపాయాలు అందించి మరణాల రేటు తగ్గించగలిగింది. ఈ అనుభవాన్ని తీసుకొని మన రాష్ట్రంలోనూ కార్పొరేట్‌పై ఆధారపడకుండా ప్రభుత్వ రంగంలో వైద్యాన్ని అభివృద్ధి చేయాలి.

అన్ని జిల్లాల్లోనూ, ముఖ్య పట్టణాలలోనూ ప్రభుత్వమే భూములు, నిధులు కేటాయించి హెల్త్ హబ్‌లను, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసి నడపాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి